

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఆరంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు సతీసమేతంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు..


RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 259 ఆదివారం 6 అక్టోబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




### నాలుగు కార్పొరేషన్లుగా
# హైదరాబాద్

- ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్నజనాభా మొత్తాన్ని పరగిణనలోకి తీసుకుంటే.. కోటిన్నర వరకూ ఉంటారు
- ఇప్పటికే గ్రామాలుగా ఉన్న వాటిని సమీప మున్సిపాలిటీల్లో విలీనం
- ప్రభుత్వం ఇప్పుడు ఔటర్ మొత్తాన్ని గ్రేటర్ పరిధిలోకి తేవాలని ప్రాథమికంగా నిర్ణయం
- ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 30 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా చేయాలని ప్రభుత్వం మొదట ప్రణాళికలు సిద్ధం

### ప్రాణాలు తీసిన
# ఆన్‌లైన్ బెట్టింగ్

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు..
- సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు.
- అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు




నిజామాబాద్

ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక మిగతా 2లో...


# కలుషిత నీరు తాగి 500 మందికి పైగా అస్వస్థత



- సెప్టెంబర్ 30న రెండు వార్డులకు సరఫరా అయిన నీటిలో వ్యాధికారిక 'సాల్మొనెల్లా బాసిలరీ' లక్షణాలు
- ప్రత్యేక వైద్య బృందాన్ని పంపడంతో 56 కేసుల్లో ఈ బ్యాక్టీరియా కనుగొనట్టు వెల్లడి
- తగిన మందులు ఇవ్వడంతో బాధితులు కోలుకున్నారు
- నీరు కలుషితం కావడానికి వాటర్ ట్యాంకు మెయింటెన్స్ సరిగా లేకపోడమే కారణమని స్థానికులు ఆరోపణ
- కర్ణాటకలోని ఉడిపి జిల్లా ఉప్పుందలో ఘటన

### హైడ్రా ఆర్డినెన్స్‌కు
# గవర్నర్ ఆమోదం

- గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత
- అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ
- అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దింపింది జూలై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు
- జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ



**హైదరాబాద్ అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):**

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కు అధికారికంగా హైపవర్స్ వచ్చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన హైడ్రా ఆర్డినెన్స్‌కు గర్నవర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. హైడ్రా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్‌పై సంతకం చేసిన గవర్నర్ శనివారం గెజిట్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దింపింది. జూలై 19న జీవో మిగతా 2లో...



### చేసిందంతా చేసి ఇప్పుడు తలవంచుకుంటే ఏం లాభం?

- మోదీపై రాహుల్ విసుర్లు
- శివాజీ సందేశం దేశప్రజలందరికీ వర్తిస్తుంది
- ఛత్రపతి శివాజీ మహరాజు, షాహు మహారాజ్ వంటి వీర యోధులు లేకుంటే అసలు రాజ్యాంగమే ఉండేది కాదు
- అలాంటి రాజ్యాంగాన్ని, కీలక సంస్థలను బీజేపీ ప్రభుత్వం నీరు గారుస్తోంది
- ఆయా సంస్థలను నాశనం చేస్తూ ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజం ఉండదు



### మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల
# నోట్లోనే ఉంది

- రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు..
- మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు
- రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట.
- రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు
- కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి
- అందుకు మూసీ పథకం పెట్టిండు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):**

మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. మిగతా 2లో...



### పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

- రూ. 20,000 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ
- మధ్యవర్తల ప్రమేయం లేకుండా దేశవ్యాప్తంగా 9.4 కోట్ల మంది రైతులకు నేరుగా వారి అకౌంట్లలోనే ఈ మొత్తం జమ
- ఇక ఇప్పటి వరకు రూ. 3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది
- కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచన

### మూసీ నిర్వాసితులు
# అధైర్యపడొద్దు

- నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మూసీ నిర్వాసితులపై సీఎం రేవంత్ కీలక ప్రకటన..
- ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదు
- కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగింది
- మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావు
- పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదు



**హైదరాబాద్ అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):**

మూసి నిర్వాసితులను ఆదుకునే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాదలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు సీఎం. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు మిగతా 2లో...




### ఏడు పథకాలకు
# ఒకటే కార్డు

- పతిష్టాత్మకంగా చేపడుతున్న వన్ స్టేట్ వన్ డిజిటల్ కార్డు
- మరో రెండు రోజుల్లో ముగియనున్న పైలెట్ సర్వే
- ఓ వైపు ఈ సర్వేలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు కార్డు ఎలా ఉండాలనే విషయంపై అధికారులు కసరత్తు
- ఆధార్ కార్డు మాదిరిగానే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందని సమాచారం

**హైదరాబాద్ అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన్ స్టేట్ వన్ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఓ వైపు ఈ సర్వేలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు కార్డు ఎలా ఉండాలనే విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది కూడా ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఆధార్ కార్డు మాదిరిగానే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందని అంటున్నారు. తెలంగాణలో తీసుకొస్తున్న ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబానికి చెందిన మిగతా 2లో...

# మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు.

హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు సీఎం రేవంత్. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు.

ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ



నిర్వాసితులకు పంచిపెడదామన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా? 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

**కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రియాక్షన్..**

కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం.

**వివేక్‌కు మంత్రి పదవి..?**

ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉంది..

-మొదటిపేజీ తరువాయి

కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ప్లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా



అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా పరువు నష్టం దావా వేస్తా.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

దిక్కుమాలిన మాటలు, రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు.

సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు.

# నాలుగు కార్పొరేషన్లుగా హైదరాబాద్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర జనాభా కోటిన్నరకు చేరుతోంది. ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్నజనాభా మొత్తాన్ని పరగిణనలోకి తీసుకుంటే.. కోటిన్నర వరకూ ఉంటారు. ప్రభుత్వం ఇప్పుడు ఔటర్ మొత్తాన్ని గ్రేటర్ పరిదిలోకి తేవాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఇప్పటికే గ్రామాలుగా ఉన్న వాటిని సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. ఇప్పుడు ఆ మున్సిపాలిటీలను కూడా కార్పొరేషన్లుగా మార్చే ప్రణాళికలో ఉన్నారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 30 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా చేయాలని ప్రభుత్వం మొదట ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. అయితే అది పరిపాలనా పరంగా సరైన నిర్ణయం అనిపించు కోదన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే అదే సమయంలో ఇలా లెక్కకు మిక్కిలి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఉంచడం కన్నా.. నాలుగు భాగాలు చేసి, ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ నగరాలుగా నాలుగు కార్పొరేషన్లుగా మారిస్తే మంచిదన్న ఆలోచనకు వచ్చారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటినీ కలిపి ఒకే కార్పొరేషన్‌గా చేయడమా? లేక నాలుగు యూనిట్లుగా నాలుగు కార్పొరేషన్లు చేయడమా? అన్న అంశంపై మేథోమథనం చేశారు. చివరికి నాలుగు కార్పొరేషన్లు బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయాన్ని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు.పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత స్పెషలాఫీసర్ల పాలన తెచ్చారు రేవంత్ రెడ్డి. కానీ మున్సిపల్ కార్యవర్గాల పదవీ కాలం పూర్తి కాలేదు. ఇప్పుడున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీ కాలాలు మరో ఏడాది పైనే ఉన్నాయి. అందుకే ఆ పదవీ కాలంపూర్తయిన వెంటనే వాటికి స్పెషలాఫీసర్లను నియమించడం, అన్నింటి పదవీకాలం ముగిసిన తర్వాత



విలీన ప్రక్రియను ప్రారంభించాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఇప్పటికే సంకేతాలు వెళ్లాయి. న్యాయపరమైన ఇబ్బందులేవీ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. నగరం చుట్టుపక్కన .. ఔటర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు కార్పొరేషన్లను తెలంగాణ ఏర్పడిన తర్వాతనే ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడ్డ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు నిధుల పంపిణీలో అసమానతలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. కొన్ని డివిజన్లలో లక్ష మందికిపైగా జనాభా ఉండగా.. కొన్నింటిలో 30 వేల మంది మాత్రమే ఉన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్ పేట్, మీర్ పేట్ కార్పొరేషన్లు ఉన్నాయి. పేరుకే కార్పొరేషన్లు కానీ మున్సిపాలిటీ స్థాయిలో కూడా పనులు చేపట్టలేకపోతున్నారు. గ్రేటర్ సిటీ మొత్తాన్ని నాలుగు కార్పొరేషన్లుగా చేస్తే మౌలిక వసతుల కల్పనకు కేటాయించే నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా కేటాయించే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. సిటీ విస్తరణకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వసతుల కల్పనకు కూడా ఈ నిర్ణయం ఉయోగపడుతోందని అనుకుంటున్నారు. గ్రేటర్ పరిధిలో పెద్దగా బలం లేని కాంగ్రెస్ పార్టీకి ఈ నిర్ణయం రాజకీయంగా కూడా లాభం చేస్తుందని నమ్ముతున్నారు.

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేయగా.. అప్పటి నుంచి హైడ్రా దూసుకెళ్లింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న అనేక అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసింది. అయితే ఈ కూల్చివేతలపై పలు చోట్ల తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించగా.. హైడ్రా చట్టబద్ధతపై కోర్టు కూడా ప్రశ్నించింది. జీవో 99పై స్టే ఇవ్వాలంటూ అనేక మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ క్రమంలో హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో అధికారాలను హైడ్రాకు బదలాయించారు. ఈ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్‌భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఇప్పటికే వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ఫైల్‌పై సంతకం చేశారు. ఆపై గెజిట్‌ను విడదల చేశారు. గెజిట్ విడుదలతో హైడ్రాకు ఎదురులేకుండాపోయింది. ఇక చట్టబద్ధత లభించడంతో హైడ్రా మరింత వేగంగా దూసుకుపోనుంది. చెరువులు, నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాల విషయంలో తగ్గేదే లే అన్నట్లు చెలరేగిపోనుంది హైడ్రా.

## ప్రాణాలు తీసిన ఆన్‌లైన్ బెట్టింగ్..

-మొదటిపేజీ తరువాయి

చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాము ఇబ్బందులు పడటమే కాకుండా కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. ఇలాంటి వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగ్‌కు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండడం లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరికి ఆస్తులు అమ్మినా సరిపోనంతగా అప్పులు పేరుకుపోయి.. చివరికి కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు ఇటీవల పెరిగిపోయాయి. తాజాగా అలాంటి ఘటనే ఒకటి నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సురేశ్, హేమలత దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి హరీశ్ అనే ఒక్కగానొక్క కుమారుడు ఉన్నాడు. అతణ్ని మంచిగా చదివించి ప్రయోజకుడిని చేయాలని తల్లిదండ్రులు భావించారు. అందుకు అనుగుణంగానే హరీశ్‌ను చదివించేందుకు రాత్రింబవళ్లు వ్యవసాయం చేస్తూ కష్టపడుతున్నారు. అయితే కుమారుడు మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లాడు. ఎప్పుడూ ఫోన్ చూసుకుంటూ ఉండేవాడు. ఎంత మందలించినా వినిపించుకునేవాడు కాదు. దీంతో చేసేదేమీ లేక వారు చెప్పడం మానేశారు. అయితే అలా చేయడమే కుటుంబం మొత్తం ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందని ఆ రోజు వారు ఊహించి ఉండరు. ఎప్పుడూ ఫోన్ చూస్తుండే హరీశ్ సులభంగా డబ్బులు సంపాదిద్దామని అనుకున్నాడు. పైగా ఎప్పుడూ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు సోషల్ మీడియాలో కనిపిస్తుండడంతో వాటికి బాగా ఆకర్షితుడయ్యాడు. అనుకున్నదే తడవుగా బెట్టింగులు పెట్టడం మొదలుపెట్టాడు. అదే క్రమంలో దానికి బానిసగా మారిపోయాడు. దాన్ని ఆడకుండా ఉండలేకపోయాడు. అలా వందలు, వేలు, లక్షల్లో పెట్టి అప్పుల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కుమారుడు హరీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంత మేర అప్పు చేశావంటూ ప్రశ్నించగా రూ.30లక్షలు అంటూ షాక్ ఇచ్చాడు. దీంతో వారు గుండెలు పగిలేలా రోదించారు. అంత అప్పు ఎలా తీర్చాలంటూ తీవ్ర కలత చెందారు. అప్పులు తీర్చేందుకు ఉన్న కాస్త పొలాన్ని అమ్మేశారు. అయినా అవి తీరలేదు. వాటిని తీర్చే మార్గమూ వారికి కనిపించలేదు. మరోవైపు అప్పులు ఇచ్చిన వారి నుంచి వేధింపులు పెరిగిపోయాయి. దీంతో చేసేదేమీ లేక అందరూ కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ముగ్గురూ కలిసి ఇంట్లోనే ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. రోజూ తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఆ దంపతులు.. కుమారుడు చేసిన పనికి ప్రాణాలు తీసుకున్నారని కన్నీటిపర్యంతం అయ్యారు. ఇలాంటి కుమారుడు ఎవరికీ ఉండొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతీయువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈజీ మనీ కోసం పాకులాడవద్దని, ముఖ్యంగా ఆన్ లైన్ బెట్టింగుల జోలికి మాత్రం వెళ్లవద్దంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

## ఏడు పథకాలకు ఒకటే కార్డు




-మొదటిపేజీ తరువాయి

సభ్యుల వివరాలు ఉంటాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క యునిక్ నెంబర్ ఉంటుంది. అన్నీ కలిపి చూపించేలా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ఫ్యామిలీకి వస్తున్న పథకాలు, ఏ పథకానికి అర్హులో, రేషన్ కార్డు ఉందా లేదా అనే వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. కార్డు రూపకల్పనతోపాటు, లోటు పాట్లు తెలుసుకునేందుకు తెలంగాణ అధికారులు వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ నేతృత్వంలో అధికారుల బృందం ఈ పరిశీలన చేసింది. హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటకలో ఈ టీం పర్యటించింది. అక్కడ అమలులో ఉన్న డిజిటల్ కార్డు విధానాన్ని గమనించింది. లోటుపాట్లు తెలుసుకుంది. ఇక్కడ అమలు చేయాల్సిన విధానం గురించి అంచనాకు వచ్చింది. దీనిపై సీఎంకు ఓ నివేదిక కూడా సమర్పించింది. వన్ ఫ్యామిలీ వన్ డిజిటల్ కార్డు విధానంపై గత పది పదిహేను రోజులుగా సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారు. కార్డు రూపకల్పనపై కసరత్తు చేస్తున్నారు. కార్డు ఎలా ఉండాలి. ఏ ఏ అంశాలు కార్డులో ఉంచాలి. సర్వే చేపట్టే విధానం ఇలా అన్నింటిపై అధికారులతో దఫదఫాలుగా చర్చలు జరిపారు. మొత్తానికి కార్డు రూపకల్పన ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. రేషన్ కార్డు, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను ప్రస్తుతానికి తొలి దశలో డిజిటలైజేషన్ చేయాలని చూస్తున్నారు. డిజిటల్ కార్డుల్లో రేషన్ కార్డుల దారుల వివరాలు, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారుల వివరాలు, పొందుపరుస్తారు. తర్వాత ఆరోగ్య శ్రీ, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధిదారుల పేర్లు చేరుస్తారు. అనంతరం పింఛన్ దారుల వివరాలు పొందుపరుస్తారు. ఇలా ఒక్కొక్క దశలో ఒక్కో పథకం లబ్ధిదారులు చేరుస్తూ వెళ్తారు. ఒకేసారి అందరి వివరాలు చేర్చడం ఇబ్బంది అవుతుందని అధికారులు భావిస్తున్నారు. దీని వల్ల తప్పులు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అందుకే విడతల వారీగా వివరాలు నమోదు చేస్తే సమస్య ఉండదని చిన్న చిన్న మార్పులు ఉంటే చేసుకోవచ్చని అంటున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవాల్సి ఉన్నా, పథకాల లబ్ధిదారులు చేరినా వారి పేర్లు తర్వాత చేర్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్డులు లబ్ధిదారుల చేతికి వస్తే పదే పదే ఆధార్, ఇతర ధ్రువపత్రాలు అధికారులకు ఇవ్వాల్సిన పనిలేదు. అవసరమైనప్పుడు ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ఫ్యామిలీ వివరాలు పూర్తిగా తెలిసిపోతాయి. దీని వల్ల వాళ్లకు ఇవ్వాల్సిన పథకాలు, అర్హత వివరాలు అన్నీ అందులో డిస్‌ప్లే అవుతాయి. ఇప్పుడు ఉచిత బస్ అమలు అవుతున్నందున ఆధార్, ఇతర కార్డులతో పని లేకుండా ఈ డిజిటల్ కార్డు చూపిస్తే సరిపోతుంది. దాన్ని స్కాన్ చేసిన తర్వాత వాళ్లు అర్హులా కాదా అనేది తేలిపోతుంది. ఈ డిజిటల్ కార్డుకు సంబంధించి కుటుంబాల వివరాలు నమోదు చేసే పైలెట్ ప్రాజెక్టు మూడో తేదీ నుంచి కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని సికింద్రాబాద్‌లో ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఒక వార్డులో అధికారులు తిరుగుతున్నారు. ప్రజలతో మాట్లాడి వారి ఫ్యామిలీ వివరాలు సేకరిస్తున్నారు. ఆ పైలెట్ ప్రాజెక్టు ఏడో తేదీతో గడువు ముగియనుంది. అనంతరం పూర్తిస్థాయి సర్వే ఎప్పటి నుంచి వంటి వివరాలు అధికారులు తెలియజేయనున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై వివాదాలు

## - దళితునికి అవకాశమొస్తే జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ



వర్ధన్నపేట, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై వివాదం మొదలైంది. దళితునికి అవకాశమొస్తే అగ్రవర్ణాలు కుట్రలు చేస్తున్నాయని శనివారం ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ ఓ ప్రకటన ద్వారా ఆరోపించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, పార్టీకి విధేయులుగా పని చేసిన సామాన్య కార్యకర్తకు వివాదాలు ఎదరవడం దురదృష్టకరమన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మార్కెట్ చైర్మన్ పదవి కల్పిస్తున్న సందర్భాన్ని జీర్ణించుకోలేని కొంతమంది కట్ర్యాల గ్రామానికి చెందిన అగ్రవర్ణాల నాయకులు పగబెట్టారని అన్నారు. కొంతమంది దళితులను తమకు అనుకూలంగా తయారు చేసుకుని లేనిపోని ఆరోపణలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సర్పంచ్, ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన నిరుపేద సామాన్య కార్యకర్త నరుకుడు వెంకటయ్యకు ఎమ్మెల్యే నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ అవకాశం కల్పించేందుకు కృషి చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

## - డాక్టర్ అమర్ సింగ్ నాయక్




వరంగల్ బ్యూరో, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు మలేరియా, ఫైలేరియా డాక్టర్ అమర్ సింగ్ నాయక్ శనివారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాల వైద్యాధికారులు వరంగల్, హనుమకొండ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డిప్యూటీ డిఎంహెచ్వోలు , కీటకజంత వ్యాధుల నియంత్రణ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదవుతున్న దృష్ట్యా డివిజన్ల వారీగా కీటక జనిత వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి వివరాలు తెలుసుకొని, చేపట్టాల్సిన నివారణ చర్యల గురించి వివరించారు. జిల్లాలలోని సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుని ఆంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టాలని, డెంగ్యూ కేసు నమోదైన ఇంటి చుట్టుపక్కల 50 ఇండ్లలో పైరిత్రం స్ప్రే చేయాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వ్యాధి నమోదైన ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, సిబ్బంది ఇంటింటి జర సర్వే నిర్వహించాలని, వ్యాధి లక్షణాలతో ఉన్న వారి నుండి రక్త నమూనాలు సేకరించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు సేవలు అందించాలన్నారు. ప్రతిరోజు సబ్ సెంటర్ల నుండి అన్ని మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ నుండి వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఎవరైనా తమ విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ కె వెంకటరమణ, డాక్టర్ లలిత దేవి మాట్లాడుతూ ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, వ్యాధులకు గురికాకుండా ఉండాలన్నారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా రక్త పరీక్షలు చేసుకొని, తగు చికిత్సలు చేసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రతగా ఉంచుకొని, పరిశుభ్రమైన నీటిని తాగాలని, నిలువ ఉన్న ఆహారాన్ని భుజించరాదని, వేడి ఆహార పదార్థాలను భుజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, ఎంటమాలజీ టీం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి ఏఎమ్ఓ శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఎంజీఎం ల్యాబ్ సిబ్బంది, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ బ్యూరో, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): వచ్చే సోమవారం అక్టోబర్ 7వ, తేదీన కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.


# కళాకారునికి చైతన్య కళాబృందం ఆర్థిక సహాయం



వర్ధన్నపేట, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): మండలంలోనిచెన్నారం గ్రామంలో కళాకారుడు ఆకులపెల్లి కరుణాకర్ ఆరోగ్య పరిస్తితి బాగాలేదు. దురదృష్టవశాత్తు కాలు ఇన్ఫెక్షన్ కావడం వల్ల ఆయనకు ఆర్థిక సమస్య భారంగా మారింది. శనివారం సమాచారం తెలుసుకున్న చైతన్య కళ బృందం వారు చెన్నారం గ్రామ ఉపసర్పంచ్ మడిపెల్లి రాజమౌళి, వార్డ్ మెంబర్ అన్నంనేని రంగారావు సమక్షంలో 7 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కందిక సుధాకర్, వాళ్ళందాస్ లక్ష్మణ్, స్థానికులు వేల్పుల ప్రవీణ్ కుమార్, జన్ను రవి, నాంపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భవాని నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ మృతి

## - మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రేటర్ వరంగల్ 47వ, డివిజన్ భవాని నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంఘటన స్థలానికి చేరుకుని మృతుని పార్థివదేహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి



వరంగల్, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతి

## - పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, పురుషోత్తమయగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ పరామర్శలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబిక అమ్మవారు



వర్ధన్నపేట, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు 3వ, రోజుకు చేరుకున్నాయి. శనివారం చంద్రఘంట అలంకారములో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాహ్నికము, చాక్రోపనిషత్ పారాయణము, శ్రీచక్రార్చన, త్రిశతి, మహానైవేద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగిందని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

## - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్




వరంగల్, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామానికి చెందిన కస్తూరి రవీందర్ గుండెపోటుతో మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట పులి రాజు గౌడ్, గాదెపాక చిరంజీవి, కర్ర జపాల్ రెడ్డి, బేతి మహిపాల్ రెడ్డి, సొంటే రాజిరెడ్డి, పెండ్యాల సమ్మయ్య, నాయిని నరేష్, గడ్డం రాజు, బైరి పవన్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి జయంతి

## - నివాళులు అర్పించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి








**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ కలెక్టరేట్ సమావేశ హాల్లో శనివారం మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95వ, జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన వ్యక్తి, బడుగు బహీనవర్గాలకు ఆశ జ్యోతి, కార్మిక నాయకుడుగా, పేరున్న వారని అన్నారు. వారు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఎంతో కృషి చేశారు. వారి ఆశయ సాధన లో భాగమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావం అన్నారు. తెలంగాణ చూసే వరకు తుది శ్వాస విడువననే నినాదంతో అహర్నిశలు కృషి చేసారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం వారు స్వర్గస్తులైనట్లు తెలిపారు. ప్రపంచంలో ఎవ్వరూ ఎక్కడ పుట్టారో అన్నది కాదు.. సమాజానికి వారు ఏమి చేసారు అన్నదే ముఖ్యమని, అలాంటి వారు ప్రజల మనసుల్లో సజీవంగా గుర్తించ గలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ శ్రీకాంత్, సూపరండెంట్ మంజుల, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కుటుంబ డిజిటల్ సర్వే వేగవంతం చేయాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి









**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో కుటుంబ డిజిటల్ సర్వే నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి శనివారం దుగ్గొండి మండలం మధిర మందపల్లి గ్రామంలో కుటుంబ సర్వే నిర్వహణను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులకు తగు సలహాలు, సూచలు చేశారు.కుటుంబ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా దుగ్గొండి తహశీల్దార్ రవిచంద్ర రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లెక్కల అరుంధతి, ఎంపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రిమాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు

**- అమ్మవారిని దర్శించుకున్న గిరిజా శంకర్ ఐఏఎస్ అన్నపూర్ణ దంపతులు, సీఐఎస్ఎఫ్ డిఐజి అపరాజిత**







వరంగల్ బ్యూరో, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు 3వ, రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటల సమయానికి నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మవారిని గాయత్రి మాతగా అలంకరించారు. సాధనలో 3వ, మెట్టు మంత్రదీక్ష తీసుకోవడం, సాధకుని యొక్క జాతకాన్ని పరిశీలించి, ఏ మంత్రం సాధకుడికి బాగా ఉపకరిస్తుందో నాలుగైదు చక్రాలు వేసి, మంత్ర దీక్ష ఇవ్వడం జరుగుతుంది. నగాయత్ర్యా: పరం మంత్రం నమాతుః పరదైవతం అని శాస్త్ర వచనం, సమస్త మంత్రముల స్వరూపమే గాయత్రి అమ్మవారిగా సేవింపబడుతున్న జగన్మాత దర్శనం వల్ల మంత్ర సిద్ధి కలుగుతుంది. అనగా మనం చేసే జపం, మనం చదివే చదువు ఒంటబట్టి ఉత్తీర్ణులవడానికి ఉపకరిస్తుంది. శనివారం అమ్మవారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో పూజలు నిర్వర్తించడం జరిగింది. అనంతరం అర్చకులు సింహవాహన సేవ జరిపారు. సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో ఆరాధించి, గజవాహన సేవ జరిపారు. రాక్షసులతో యుద్ధం చేస్తున్న సందర్భంలో దిక్కులు పిక్కటిల్లేలా జగన్మాత చేసిన ఘంటానాదానికి అసురీ శక్తుల తలలు పగిలి పోయేవి. ఆ ఘంట కదలికలు అర్ధ చంద్రాకారంలో ఉండటం వల్ల ఈమెకు చంద్ర ఘంటా అని పేరు వచ్చింది. చంద్ర ఘంటా క్రమంలోని అమ్మవారిని సేవించడం వలన సాధకుడిని పట్టిపీడిస్తున్న అసురీ శక్తులు దూరమైపోతాయి. మహిషమర్ధిని క్రమంలో ఆరాధిపబడిన అమ్మవారు సాధకుడిలోని దుర్మదములను అణచివేసి, జాడ్యాన్ని తొలగించి సాధన సక్రమంగా కొనసాగేలా చేస్తుందని, ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ ఉత్సవానికి హైదరాబాద్ శేరిలింగంపల్లి వాస్తవ్యులు తౌటమ్ భాస్కర్ శిరీష, విశ్వతేజ, నక్షత్ర తదితరులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయ దాతలకు ఆలయ ఈ.ఓ శేషుభారతి శేష వస్త్రములు బహుకరించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

**అమ్మవారిని దర్శించుకున్న గిరిజా శంకర్ ఐఏఎస్ కుటుంబ సభ్యులు**

గాయత్రిమాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారిని గిరిజా శంకర్ ఐఏఎస్ అన్నపూర్ణ దంపతులు,



సీఐఎస్ఎఫ్ డిఐజి అపరాజిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజనంతరం వారికి ఈవో శేషు భారతి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి, ప్రసాదములు అందజేశారు.

సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.





# డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి.**





వరంగల్ బ్యూరో, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): డీఎస్సీ ఫలితాల అనంతరం 1:3 నిష్పత్తిలో 1 నుండి 5వ, తేదీ వరకు నిర్వహించిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాలలో జరిగిన ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ తీరును కలెక్టర్ పరిశీలించి, అభ్యర్థులతో నేరుగా మాట్లాడారు. ఇందులో భాగంగా చివరి రోజు వరకు మొత్తం 720 అభ్యర్థులకు గాను 640 అభ్యర్థులు హాజరైనారు. వారి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి, వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థుల ఫామ్స్ వెంటనే ఆన్లైన్ లో సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు.

# భూమాత పైలట్ ప్రాజెక్ట్ గా నాగార్జునసాగర్ మండలాలు ఎంపిక





నాగార్జున సాగర్, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): నియోజకవర్గంలో అన్ని రకాల భూసమస్యల పరిష్కారం కొరకు తిరుమలగిరి, సాగర్ మండలాలను భూమాత పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల, గ్రామస్థులతో ఏర్పాటు చేసిన ముఖా ముఖి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి, నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, బిఎల్ఆర్ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఆడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో అటవీ పరిసర గిరిజన రైతుల కోసం, కూడా పైలెట్ ప్రాజెక్టు తీసుకొని రావాలని మంత్రిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల పరిశ్రమపై విచారణ చేపట్టిన అధికారులు

## - మంచినీళ్ళ చెరువు కలుషితమైందని గ్రామస్తుల ఆవేదన

**- కోళ్ల పరిశ్రమ మూసేంతవరకు ఉద్యమం ఆపేదిలేదు - రాయపర్తి పరిరక్షణ కమిటీ సభ్యులు**





రాయపర్తి, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త):కోళ్ల పరిశ్రమ (ఫామ్)ను మూసివేయాలని, మంచినీళ్ల చెరువును కాపాడాలని రాయపర్తి పరిరక్షణ కమిటీ ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు శనివారం కోళ్ల పరిశ్రమలు పరిశీలించారు. ఈ సందర్భంగా చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్, పొల్యూషన్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్, రెవెన్యూ, మండల పరిషత్ ఐదు శాఖల అధికారులు జాయింట్ ఎంక్వయిరీ నిర్వహించారు. పౌల్ట్రీ హాచరీస్ నుండి కెమికల్స్ చెరువులో కలిసే తీరును పరిశీలించారు. మంచినీళ్ళ చెరువు సమీపం నుండి కోళ్ల పరిశ్రమకు ఎన్ని మీటర్ల ఉంటుందని మెజర్మెంట్ వేశారు. కోళ్ల పరిశ్రమలో ఎటువంటి మెజర్మెంట్ లేకుండా హుటాహుటిన ఏర్పాటు చేస్తున్న నీటిని నిలువ చేసే గుంతలను పరిశీలించారు. అనంతరం కోడిపెంట వంటి వ్యర్థాలను నిలువ చేసే ప్రాంతాన్ని సందర్శించారు. మంచినీళ్ల చెరువు ఫీడర్ ఛానల్ అయినా టేకుల ఓర్రె నుండి కోళ్ల పేడ, వ్యర్థాలు చెరువులో కలిసే తీరును ప్రత్యక్షంగా గమనించారు. చెరువులో కలుషితమైన నీటిని పరిశీలించి, నీటిని పరీక్షించడానికి శాంపిల్స్ తీసుకున్నారు. రెండు రోజుల్లో పూర్తి నివేదికను సిద్ధం చేసి, రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులకు వివరించడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు సంతకాలు చేసిన తర్వాతే ఏర్పాటు చేసిన నివేదికను కలెక్టర్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు తెలుపుతూ ప్రత్యామ్నాయ మార్గాలు వద్దని, కోళ్ల పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, మిషన్ భగీరథ డీఏ శ్రీనివాస్, ఏఈ అనూష, ఇరిగేషన్ డీఈ కిరణ్ కుమార్, ఏఈ బాల దాసు, పొల్యూషన్ ఏఈ సుభాష్, ఎంపిఓ ప్రకాష్, ఆర్ఐ చంద్ర మోహన్, సర్వేయర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్థల పరిశీలన

**- మండల పరిషత్ కార్యాల యం సన్నాహక సమావేశం**







మిర్యాలగూడ, అక్టోబర్ 5,(జర్నలిస్ట్ వార్త): అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై శనివారం సన్నాహక సమావేశం ఎంపిడిఓ ఎండీ. మొహసిన్ బిన్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరి సన్నరకం, దొడ్డు రకాలకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ అధికారి జి. సరిత, ఏపిఎం శేషయ్య, విఓఏలు పాల్గొన్నారు.

# ఎకో టూరిజంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఫ్రంట్ రన్నర్ గా తీర్చిదిద్దుతాం

## : కొండా సురేఖ

హైదరాబాద్ : ఎకో టూరిజంలో తెలంగాణ రాష్ట్రాన్ని 'ఫ్రంట్ రన్నర్' గా తీర్చిదిద్దే దిశగా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ప్రకృతి సమతుల్యతకు ఏమాత్రం హాని కలగకుండా ఎకో టూరిజం ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులకు సూచించారు. శనివారం డా. బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని అటవీ మంత్రిత్వశాఖ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఎకో టూరిజం కన్సల్టేటివ్ కమిటి ఛైర్మన్ అయిన మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమావేశమైన కమిటి



'ఎకో టూరిజం పాలసీ' ఫైనల్ డ్రాఫ్ట్ కు ఆమోదం తెలిపి, తుది అనుమతుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, సిఎం సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రీయాల్, పిసిసిఎఫ్ (వైల్ లైఫ్) ఏలు సింగ్ మేరు, పిసిసిఎఫ్ (కంపా) సువర్ణ, టిజిఎఫ్ డిసి వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, టిజిటిడిసి మేనేజింగ్ డైరక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ, ఎంతో జీవవైవిధ్యంతో కూడుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎకో టూరిజం కేంద్రంగా మలిచేందుకు సమర్థ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టులను పర్యావరణహితంగా, ప్రకృతికి సహజ సంపదకు హాని కలగకుండా, ప్రజలకు, ప్రకృతికి మధ్య వున్న సంబంధాలు తెగిపోకుండా ఎంతో పకడ్బందీగా పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఎకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా పలు గ్రామాలను ఎకో విలేజ్ లుగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు.

# శాసన సభ ప్రాంగణంలో కాకాకు ఘన నివాళి



హైదరాబాద్ : దివంగత మహానేత, మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి ( కాకా) గ జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ , శాసన సభ వ్యవహారాల శాఖామంత్రి శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీలు ఎమ్ యస్ ప్రభాకర్ రావు, కోదండరాం , జీవన్ రెడ్డి , దండే విట్టల్ , రఘోత్తమ్ రెడ్డి , ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ , గడ్డం వినోద్ , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి , లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హీరోయిన్‌లంటే చిన్నచూపే

## - మాళవికా మోహనన్



దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.

# ఆసక్తికరంగా వరుణ్ తేజ్ 'మట్కా' టీజర్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, క్రియేటివ్ డైరెక్టర్ కరుణ కుమార్ కాంబోలో వస్తున్న మూవీ 'మట్కా'. ఈ సినిమాను 1958 నుంచి 1982 మధ్య జరిగే కథతో పీరియాడిక్ జానర్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నట్లు చిత్రం యూనిట్ చెబుతోంది. దాంతో, ఈ మూవీ స్టోరీ ఏమై ఉంటుందా...? అని ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. దానికి తగ్గట్టుగానే 'మట్కా' అనే ఆసక్తికర టైటిల్‌తో మేకర్స్ మరింత హైప్ తీసుకొచ్చారు. ఇక ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదలైంది. ఈ టీజర్‌ను ఆద్యంతం ఎంగేజింగ్‌గా కట్ చేశారు మేకర్స్. విశాఖపట్నం నగరం నేపథ్యంలో సాగే కథగా ఈ మూవీ ఉండబోతుందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ గెటప్స్‌లో వేరియేషన్స్ ప్రేక్షకులను, అభిమానులకు సరికొత్త అనుభూతిని కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది. వరుణ్ మొత్తం నాలుగు విభిన్నమైన అవతారాల్లో కనిపించనున్నాడని తెలుస్తోంది. ఇక సినిమాలో హీరో చెప్పే డైలాగులు కూడా బాగున్నాయి."వైజాగ్ అంటే... ఒకటి సముద్రం గుర్తుకురావాలి లేదా ఈ వాసు గుర్తుకురావాలి", "మనకు ఏది అవసరమో అదే ధర్మం" వంటి డైలాగ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ మూవీలో మెగా ప్రిన్స్ సరసన అందాల భామలు మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి నటిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకు తమిళ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ బాణీలు అందిస్తున్నాడు. నవంబర్ 14న 'మట్కా' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'త్రికాల' టైటిల్ పోస్టర్ విడుదల చేసిన దిల్ రాజు




శ్రద్ధాదాస్ , అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధాన పాత్రధారులుగా రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ చిత్రం 'త్రికాల'. ఈ చిత్రానికి మణి తెల్లగూటి దర్శకుడు. 'స్క్రిప్ట్ ఆఫ్ గాడ్' అనేది ఈ సినిమాకు ట్యాగ్ లైన్. కాగా, త్రికాల చిత్రం టైటిల్ పోస్టర్ ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఆవిష్కరించారు. టైటిల్ పోస్టర్ విడుదల చేసిన అనంతరం మేకర్స్ కు, యూనిట్ కు దిల్ రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమా ఘనవిజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.రాధికా శ్రీనివాస్ నిర్మాత గా, శ్రీసాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాడి, ఓంకార్ పవన్ లు సహా నిర్మాతలుగా ఈ చిత్రాన్ని రూపొందించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూల కథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ టీమ్ సినిమాను ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మాస్టర్ మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధాన పాత్రలో ఆడియన్స్ ముందుకు వస్తుండడం విశేషం. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేలా ఈ సినిమాను దర్శకుడు మణి తెల్లగూటి అండ్ టీమ్ రూపొందిస్తున్నారు. త్వరలోనే మరికొన్ని విశేషాలను తెలియజేస్తామని చిత్ర యూనిట్ తెలియజేసింది. ఇందులో శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్, సాహితి ఆవంచ, తనికెళ్ళ భరణి, ఆమని, అర్జున్ అంబటి, ఐశ్వర్య, సాయి దీన, రవి వర్మ, రోహిణి, యాదంరాజు, దేవిప్రసాద్, నంద దురసిరాజ్, వాసు విక్రం, దయానంద్, ఛత్రపతి శేఖర్, హేమంత్, ఫిష్ వెంకట్, శ్రీసుధ, జీవా, సూర్య, ఈటీవీ ప్రభాకర్ తదితరులు నటించారు. ఈ భారీ చిత్రంలో పాటలకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించాడు. షాజిత్ హుమాయూన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందించాడు.

# సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట విషాదం.. కూతురు మృతి



ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన కుమార్తె గాయత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆమె వయసు 38 సంవత్సరాలు. గాయత్రి నిన్న కార్డియాక్ అరెస్ట్ కు గురయ్యారు. ఆమెను హుటాహుటిన హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. రాజేంద్రప్రసాద్ కు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు మృతి చెందడంతో ఆయన కన్నీరుమున్నీరవుతున్నారు. ఆయన కూతురు మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

# ప్రముఖ గాయని సుశీలకు తమిళనాడు ప్రభుత్వ పురస్కారం




తమిళ చిత్ర పరిశ్రమకు అందించిన సేవలకు గాను ప్రముఖ నేపథ్య గాయని పి. సుశీల, ప్రముఖ కవి ము మేథ 'కళైగ్నర్ మెమోరియల్ కళైతురై విరగర్' అవార్డులు అందుకున్నారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వీరికి అవార్డులు ప్రదానం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయానికి చేరుకున్న సుశీల అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా 1962లో వచ్చిన 'దీవతిన్ దీవమ్' సినిమాలోని స్టాలిన్ ఫేవరెట్ సాంగ్ అయిన 'నీ ఇల్లథ ఉళగథిలే, నిమ్మథి ఇల్లై' పాటలోని కొన్ని చరణాలను సుశీల ఆలపించారు. అలాగే, 'కాగిత ఓడమ్, కడల్ అలై మెలే', తమిళ్ థాయ్ వళు తు' పాటల్లోని కొన్ని చరణాలను కూడా ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కూడా పెదవి కలపడం గమనార్హం.ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ గతేడాది డాక్టర్ జె. జయలలిత మ్యూజిక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో సుశీలను గౌరవించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం స్టాలిన్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. సౌత్ ఇండియన్ నైటింగేల్ సుశీలకు అవార్డు అందించినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఆమె తన గాత్రంతో లక్షలమంది అభిమానుల హృదయాలను పరవశింపజేశారని కొనియాడారు. అలాగే, కవి ము మేథా కవితను గుర్తు చేసుకున్నారు.

# స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఆల్ఫా




యష్‌రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న స్పై యూనివర్స్ మూవీ 'ఆల్ఫా'. ఆదిత్య చోప్రా నిర్మాణ సారథ్యంలో రూపొందుతోన్న ఈ భారీ యాక్షన్ ఎంటై÷-టర్గ÷నర్‌కు శివరావెల్ దర్శకుడు. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమా విడుదల కానుంది. అలియాభట్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో శార్వారి కీలక పాత్ర పోషిస్తున్నది. అలియా, శార్వారీ ఇందులో సూపర్ ఏజెంట్స్‌గా నటిస్తున్నారని, స్పై యూనివర్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం దర్శకుడు శివ్ రావెల్ ప్రతిభకు అద్దం పడుతుందని మేకర్స్ చెబుతున్నారు. స్టన్నింగ్ విజువల్స్, ఉద్వేగపూరిత సన్నివేశాలు, ఊహించని మలుపులతో అద్భుతంగా 'ఆల్ఫా' ఉంబోతున్నదని మేకర్స్ పేర్కొన్నారు.

# పెళ్లికి ముందు బోల్డ్ పాత్రలే వచ్చాయి



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుని పెళ్లి చేసుకున్న తర్వాత నమ్రతా శిరోద్కర్ నటనకు వీడ్కోలు పలికింది. వాస్తవ్, పుకార్ లాంటి హిందీ చిత్రాల్లో నటించిన నమ్రత ఆ తర్వాత ఐశ్వర్య రాయ్ నటించిన బ్రైడ్ అండ్ ప్రిజుడీస్‌లో కూడా నటించింది. %--%2004 -95 సీజన్ లో నమ్రత తనకు చాలా బోల్డ్ పాత్రలు ఆఫర్ చేసినప్పటికీ వాటన్నిటినీ తిరస్కరించినట్లు వెల్లడించింది. ఇలాంటివి చేయడం నాకు సౌకర్యంగా లేదు. నేను తెరపై ముద్దులు పెట్టుకోను.. ప్రేమించను. నేను నిరాశలో లేను. సర్వశక్తిమంతురాలైన నాకు ధన్యవాదాలు.. నేను సురక్షితమైన నేపథ్యం నుండి వచ్చాను%--% అని నమ్రత రెడిఫ్‌తో మాట్లాడుతూ చెప్పారు. నాకు చాలా ఆఫర్లు వచ్చాయి కానీ చాలా వరకు తిరస్కరించాను. నేను చేసే ప్రతి ప్రాజెక్ట్‌లో నా నటనా సామర్థ్యాన్ని వెలికి తీయడానికి కృషి చేసాను. ఏడాదికి ఒక సినిమా మాత్రమే చేయాలనుకున్నాను. మీరు నా కెరీర్ గ్రాఫ్ చూస్తే.. నేను ఏడాదిలో రెండు చిత్రాలకు మించలేదని మీరు గ్రహిస్తారు..మహేష్ -నమ్రత పెళ్లి అనంతరం మహేష్ బాబు తన నటనా జీవితంలో కష్టపడి పనిచేస్తుండగా, మాజీ మిస్ ఇండియా, నటి నమ్రత నటనా కెరీర్ ని విడిచిపెట్టి గృహిణిగా జీవితాన్ని ప్రారంభించింది. ఒక తెలుగు యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడుతూ తన భర్త మహేష్ బాబుతో తనకున్న సంబంధం గురించి , పెళ్లి తర్వాత నటనను ఎందుకు విడిచిపెట్టాలని నిర్ణయించుకుంది? అనే దానిపైనా బహిరంగంగా సంభాషించింది. తనను పెళ్లాడే వాడు %-%పని చేయని%-% భార్య కావాలని స్పష్టం చేశారని, అందుకే పెళ్లికి ముందే తన ప్రాజెక్ట్‌లన్నింటినీ పూర్తి చేసేసానని నమ్రత చెప్పింది. తనకు డ్యూటీ చేయని భార్య కావాలి అనే విషయం గురించి అతడు చాలా స్పష్టంగా చెప్పాడు. నేను ఏదయినా ఆఫీసులో పనిచేసినా, అది కూడా వదిలేయమని చెప్పేవాడు. మేము ఒకరికొకరు చర్చించుకున్న కొన్ని విషయాలు ఉన్నాయి అని చెప్పింది. ఈ నిర్ణయం పరస్పరం తీసుకున్నట్లు .. అతను కూడా వివాహం తర్వాత అపార్ట్ మెంట్ కు వెళ్లడం వంటి కొన్ని విషయాలకు సర్దుబాటు చేసాడు. ముంబైకి చెందిన నేను అపార్ట్‌మెంట్‌లలో నివసించడం అలవాటు చేసుకున్నాను. భారీ బంగ్లాలలో ఎలా సరిపోతానో నాకు తెలియదు. నాకు భయమేసేది. అందుకే మేము ముంబై , హైదరాబాద్‌లో కూడా అపార్ట్‌మెంట్‌లలో ఉండాలని నిర్ణయించుకున్నాము. అలాగే నేను పని చేయడం తనకు ఇష్టం లేదని, అందుకే మేము కొంత సమయం తీసుకుని నా పనులన్నీ పూర్తి చేశామని కూడా నమ్రత స్పష్టం చేసారు. అలాగే మహేష్ బాబును వివాహం చేసుకోవాలనే నిర్ణయాన్ని తన జీవితంలో ఉత్తమమైన మూవ్ మెంట్ అని కూడా ఆమె అభివర్ణించింది.